# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 15-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 58 పేజీలు:6 వెల: రూ.1/-




## కామాఖ్యను దర్శించుకున్న రాష్ట్రపతి ముర్ము

గౌహతి, అక్టోబర్ 14: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇవాళ ఉదయం గౌహతిలోని కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్నారు. శక్తిపీఠం కామాఖ్యలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ రాష్ట్ర గవర్నర్ ప్రొఫెసర్ జగదీశ్ ముఖి, సీఎం హిమంత బిశ్వ శర్మతో పాటు ఇతరులు రాష్ట్రపతితో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అస్సాంలో ఆమె రెండు రోజుల పర్యటనలో ఉన్నారు.

యావత్ భారత దేశ అభివృద్ధి కోసం అస్సాం అభివృద్ధి కీలకమని ముర్ము అన్నారు. అస్సాంతో పాటు ఈశాన్య భారతంలో మౌళిక సదుపాయాలు పెరిగాయని, దీని వల్ల ప్రజల జీవితం ఈజీ అయ్యిందన్నారు. ఈశాన్య భారతంలో రైలు, రోడ్డు, నీటి కనెక్టివిటీ పెరిగిందన్నారు. మౌళిక వసతుల్ని అప్‌గ్రేడ్ చేశామన్నారు.

## ఇబ్రహీంపట్నం చెరువును అభివృద్ధి చేయండి.. హెచ్ఎండీఏకు కేటీఆర్ సూచన

హైదరాబాద్, అక్టోబర్ 14: హైదరాబాద్ శివార్లలో ఉన్న ఇబ్రహీంపట్నం చెరువును అభివృద్ధి చేసేందుకు గల అవకాశాలపై దృష్టి సారించాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులకు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ సూచించారు.

ఈ చెరువును అభివృద్ధి చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఓ నెటిజన్ కేటీఆర్‌కు ట్వీట్ చేశారు. రిసార్ట్‌తో పాటు బోటింగ్ కాయకింగ్ పారాసైలింగ్ వంటి ఏర్పాట్లను అందుబాటులోకి తీసుకువస్తే పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చెందుతుందని ఆ నెటిజన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. వారాంతాల్లో మంచి టూరిస్ట్ ప్లేస్‌గా ఈ ప్రాంతం గుర్తింపు పొందే అవకాశం ఉందన్నారు.

ఈ ట్వీట్‌పై కేటీఆర్ స్పందిస్తూ.. చెరువు అభివృద్ధి గల అవకాశాలను అన్వేషించాలని హెచ్ఎండీఏ అధికారులకు సూచించారు.

హైదరాబాద్ -విజయవాడ హైవేకు కుడి వైపున ఇబ్రహీంపట్నం చెరువు ఉంటుంది. ఈ చెరువును ఇబ్రహీం కుతుబ్ షా కాలంలో నిర్మించారు.

## బస్‌లో పేలుడు : 11 మంది మృతి..53 మందికి గాయాలు



మాలి, అక్టోబర్ 14: పశ్చిమాఫ్రికాలోని సెంట్రల్ మాలిలో ఓ బస్సులో పేలుడు సంభవించడంతో 11 మంది మరణించగా 53 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని అధికారులు తెలిపారు.

బండియగర, గుండక మధ్య బస్ ప్రయాణిస్తుండగా మోప్తి ప్రాంతంలో పేలుడు పదార్థాన్ని బస్ ఢీ కొనడంతో ఈ ఘటన జరిగింది. చాలాకాలంగా ఈ ప్రాంతంలో జిహాదీ ఉగ్రవాదులు హింసాకాండతో విధ్వంసానికి పూనుకుంటున్నారు.

పేలుడు ఘటనలో గాయపడిన వారంతా పౌరులేనని అధికారులు వెల్లడించారు. జిహాదీ ఉగ్రవాదం మాలిలో వేలాది మందిని బలితీసుకోగా వందలాది మంది తమ స్వస్థలాలకు దూరం కావాల్సి వచ్చింది.






చరిత్రలో నేటినిజం



కం॥ శ్రమయును నష్టము నైన
నమ్మ లమ్మను చిత్రసీమ కాళ్ళ నిలువక్
తెమలా ... సరిపించెను
విమల యశస్సును రఘుపతి వెంకయ్యనాయుడు!!

(అక్టోబర్ 15 రఘుపతి వెంకయ్య జయంతి...)



-రాధశ్రీ
సెల్:9494481210

## స్వలాభం కోసమే పార్టీ మారిన రాజగోపాల్ రెడ్డి : మంత్రి తలసాని



హైదరాబాద్, అక్టోబర్ 14: తన స్వలాభం కోసం పార్టీ మారిన రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజీనామా చేశానని చెప్పడం విడ్డూరంగా ఉందని పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. శుక్రవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ లో సుమారు 97 లక్షల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? ఉప ఎన్నికలలో బీజేపీ ఎమ్మెల్యేలు గెలుపొందిన దుబ్బాక, హుజూరాబాద్ నియోజకవర్గాలలో ఇప్పటి వరకు ఎన్ని నిధులు ఖర్చు చేశారో?ఏం అభివృద్ధి చేశారో తెలపాలని మంత్రి డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని, వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే బీజేపీ నేతలకు కులాలు, మతాలు గుర్తుకొస్తాయని ధ్వజమెత్తారు. అభివృద్ధి పనులు ఏమైనా చేయాలంటే అది రాష్ట్ర ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆరే శ్రీరామరక్ష అన్న విశ్వాసంతో ప్రజలు న్నారని, మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే బన్సీలాల్ పేటలో సుమారు రూ.97 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అభివృద్ధి పనుల వద్దకు నడుచుకుంటూ వెళుతూ మధ్య మధ్యలో ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం రమణారెడ్డి, ఎలక్ట్రికల్ డీఈ శ్రీధర్, హార్టికల్చర్ అధికారి రాఘవేందర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్, నాయకులు రాజు, ప్రేం, లక్ష్మీపతి, అబ్బాస్, రజాక్, కుమార్ యాదవ్, పాల్గొన్నారు.

## ఇతర దేశాలకు 5జీ టెక్నాలజీ అందించేందుకు సిద్ధం-నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: ఇతర దేశాలకు 5జీ టెక్నాలజీని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. భారత దేశంలో 5జీ టెలికాం సర్వీసులను ప్రారంభించడం తమకు గర్వ కారణమన్నారు. 5జీ టెక్నాలజీని పూర్తిగా స్వదేశీయంగా అభివృద్ధి చేశామన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న నిర్మలా సీతారామన్ శుక్రవారం అక్కడి జాన్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్ డ్ ఇంటర్నేషనల్ స్టడీస్ లో విద్యార్థులతో మాట్లాడారు. భారత్ లో ఇటీవల 5జీ సేవలు ప్రారంభమైన నేపథ్యంలో ఆ అంశాన్ని ప్రస్తావించారు. భారత దేశంలో 5జీ సేవలను ప్రారంభించినా.. ఇంకా ప్రజలకు పూర్తిస్థాయిలో



అందాల్సి ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. 5జీ టెక్నాలజీలో చాలా భాగం దేశంలోనే అభివృద్ధి చేశామని.. దక్షిణ కొరియా వంటి ఇతర దేశాల నుంచి కొన్ని పరికరాలను మాత్రం తెప్పించుకున్నామని వివరించారు. 5జీ విషయంగా భారత్ విజయంపై గర్వపడుతున్నామని చెప్పారు.

## రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారికి పరిహారం : మంత్రి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 14: గణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారికి న్యాయపరంగా పరిహారం ఇప్పిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో గణపురం రిజర్వాయర్ ముంపు రైతులతో మంత్రి మాట్లాడారు. రైతుల అభ్యర్థన మేరకే రిజర్వాయర్ గా ఏర్పాటు చేస్తున్నామని, రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలుస్తామని వెల్లడించారు.

ఏడువందల ఏళ్ల తర్వాత పునరుద్దరణ, సామర్థ్యం పెంచుతున్నామని పేర్కొన్నారు. గణపసముద్రం రిజర్వాయర్ గా మార్చడం ద్వారా 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. రిజర్వాయర్ గా ఏర్పాటు చేయడంతో వ్యవసాయ సాగుతో పాటు మత్స్యసంపద పెద్దమొత్తంలో పెరిగి వేల మందికి అదనపు ఉపాధి లభిస్తుందని వెల్లడించారు. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

గణపురం శివారులో 580 ఎకరాలు, వెంకటాంపల్లి శివారులో 21 ఎకరాలు ముంపునకు గురవుతున్నాయని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి సహకరిస్తున్న వారందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మునుగోడులో టీఆర్ఎస్‌దే గెలుపు : మండలి చైర్మన్

హైదరాబాద్, అక్టోబర్ 14:మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్‌దే గెలుపు అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శాసన మండలిలోని తన ఛాంబర్‌లో జర్నలిస్టులతో గుత్తా సుఖేందర్ రెడ్డి చిట్ చాట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బీజేపీ నేత కావడంతోనే బిల్లులు పెండింగ్ లో ఉంటున్నాయని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడు ఈ పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే అధికార పార్టీని గెలిపిస్తాయని స్పష్టం చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనాలోచిత నిర్ణయం వలనే మునుగోడు ఉపఎన్నిక వచ్చిందన్నారు. ఆరు నెలల్లో మళ్ళీ ఎన్నికలు తప్పవన్నారు. తమ ఉనికిని కాపాడుకునేందుకు బీజేపీ రాజగోపాల్ రెడ్డిని వాడుకొంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను తమ గుప్పిట్లో పెట్టుకోవాలని కేంద్రం చూస్తోందని ధ్వజమెత్తారు.

రాష్ట్రంలో టీఆర్ఎస్, బీజేపీల మధ్య పోటీ ఉంటుందని చెప్పుకునేందుకు ఉప ఎన్నికను బీజేపీ తెచ్చిందన్నారు. కేసీఆర్ ప్రధాని అయ్యేందుకు ఏ పార్టీని అయినా కలుపుకుంటామని ఆయన చెప్పారు. మునుగోడులో బీజేపీకి క్షేత్ర స్థాయిలో బలం లేదు. అందుకనే ఇతర పార్టీల నేతలను ప్రలోభాలు పెట్టే యత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. మునుగోడులో ఫ్లోరోసిస్ వ్యాధికి మిషన్ భగీరథ ద్వారా వాటర్ వచ్చిన తరువాతే విముక్తి కలిగిందని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

## నవంబర్ 12న హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: కేంద్ర ఎన్నికల సంఘం.. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. హిమాచల్‌ప్రదేశ్‌లో నవంబర్ 12న ఒకే విడతలో పోలింగ్ జరుగనుంది. డిసెంబర్ 8న కౌంటింగ్ నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి అక్టోబర్ 17న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. అక్టోబర్ 25 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఇవ్వనున్నారు. అక్టోబర్ 27వరకు నామినేషన్‌లను పరిశీలిస్తారు. అక్టోబర్ 29 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు అవకాశం కల్పించనున్నారు.

కాగా, హిమాచల్‌ప్రదేశ్‌లో మొత్తం 68 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో అక్కడ బీజేపీ నుంచి 45 మంది, కాంగ్రెస్ నుంచి 20 మంది ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఇతరులు ముగ్గురు ఉన్నారు. 2023 జనవరి 8న హిమాచల్‌లో ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ఈసీ ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టింది. అయితే 1985 నుంచి ఇప్పటివరకు హిమాచల్‌ప్రదేశ్‌లో ఏ ఒక్క పార్టీ కూడా వరుసగా రెండు సార్లు గెలువలేదు.

## ఆయిల్ కంపెనీలకు ఆర్థిక సాయం.. ఆడబిడ్డలపై ఆర్థిక భారమా..? : కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 14: ప్రధాని మోదీ పాలనలో ధరలు ఆకాశాన్నంటి.. ఆదాయాలు పాతాళంలో కూరుకుపోతున్నాయని మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆయిల్ కంపెనీలకు కాసుల పంటలు పండిస్తూ.. సామాన్య ప్రజల గుండెల్లో గ్యాస్ మంటలు రేపుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు.

" పేద, మధ్యతరగతి మహిళల వంటింట్లో నుంచే బీజేపీ పతనం షురూ. గ్యాస్ సబ్సిడీని ఎత్తివేస్తరు.. కంపెనీలకు ప్యాకేజీలు ఎత్తిపోస్తారా..? రూ.400 ఉన్న సిలిండర్ ధర ఇప్పుడు రూ.1100 (ఔరా-రాజు). ఇంకా పెరుగుతూనే ఉంది. ఆయిల్ కంపెనీలకు కాదు. ఆర్థికంగా నష్టపోయిన ఆడబిడ్డలకు ఇవ్వాలి స్పెషల్ ప్యాకేజీలు" అన్నారు.

"సిలిండర్ భారాన్ని మూడింతలు చేసి, ఇప్పుడు మూడు సిలిండర్ల జపం చేస్తారా? మూడు సిలిండర్లతో మూడు పూటలా వంట సాధ్యమా..? ఆయిల్ కంపెనీలకు ఆర్థిక సాయం..!! ఆడబిడ్డలపై ఆర్థిక భారమా..? ఆయిల్ కంపెనీల నష్టాలు తప్ప ఆడబిడ్డల కష్టాలు కనిపించవా..? గరీబోల్ల గుండెలపై మోయలేని గుదిబండలు.. ఈ గ్యాస్ బండలు. మహిళా లోకానికి అర్థమైంది, మోయలేని భారం మోపే వాడే, మోడీ." అని ట్వీట్ చేశారు.

## 100 శాతం సిలబస్‌తో ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్, అక్టోబర్ 14: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది 100 శాతం సిలబస్‌తో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. వంద శాతం సిలబస్‌కు సంబంధించిన నమూనా ప్రశ్నాపత్రాలు ఇంటర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. కొవిడ్ వల్ల గత రెండేండ్ల నుంచి 70 శాతం సిలబస్‌తో ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే.

## దుబ్బాక, హుజూరాబాద్‌లో ఏం చేశారు.. బీజేపీ నేతలను ప్రశ్నించిన మంత్రి తలసాని



హైదరాబాద్, అక్టోబర్ 14: కేంద్రం నుంచి నిధులు తీసుకురానివారు మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎద్దేవాచేశారు. కాంట్రాక్టుల కోసమే ఉపఎన్నిక తెచ్చి రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ సనత్‌నగర్ నియోజకవర్గంలోని బన్సీలాల్‌పేటలో పలు అభివృద్ధి పనులను మంత్రి తలసాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దుబ్బాక, హుజూరాబాద్ ఉపఎన్నికల్లో గెలిచి ఏం చేశారని బీజేపీ నాయకులను నిలదీశారు. బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు.

రాజగోపాల్ రెడ్డి స్వార్థంతోనే మునుగోడు ఉపఎన్నికలు వచ్చాయని చెప్పారు. ఈ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం తథ్యమన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వెల్లడించారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో చూపించాలని డిమాండ్ చేశారు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను ప్రజలు నమ్మరన్నారు. ప్రజలు టీఆర్ఎస్ వెంటే ఉంటారని చెప్పారు.

## అభివృద్ధి జరగాలంటే రాజగోపాల్‌రెడ్డి శని వదిలిపోవాలి : బాల్క సుమన్

చండూర్, అక్టోబర్ 14: మునుగోడుకు పట్టిన దరిద్రం పోయి అభివృద్ధి జరగాలంటే ముందుగా రాజగోపాల్‌రెడ్డి శని వదిలిపోవాలని విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. చండూర్ మున్సిపాలిటీ లో 1, 9 వార్డ్ లలో ఇవాళ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ప్రజల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టిన రాజగోపాల్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. మోడీ, కేడీ లు ఎంత మంది వచ్చినా మునుగోడు లో టీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేరని తెలిపారు.

బీజేపీ అంటే దళిత వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. మంత్రి కేటీఆర్ రోడ్ షో తర్వాత పార్టీ క్యాడర్ లో జోష్ మరింత పెరిగిందని, ముఖ్యంగా యూత్ లో ఉత్సాహం ఉప్పొంగిందని తెలిపారు. మునుగోడును కూడా దత్తత తీసుకుంటా అని మంత్రి ప్రకటించడంతో నియోజకవర్గ ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుందని పేర్కొన్నారు.

మునుగోడు ప్రజలు అభివృద్ధి కి జై కొట్టి కేటీఆర్ నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. ఈ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందుతారని బాల్క సుమన్ ధీమాను వ్యక్తం చేశారు.

## ఆయన రాజీనామా అభివృద్ధి కోసం కాదు..స్వలాభం కోసమే : మంత్రి తలసాని

హైదరాబాద్, అక్టోబర్ 14: స్వలాభం కోసం పార్టీ మారిన రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజీనామా చేశానని ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ లో శుక్రవారం సుమారు రూ. 97 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉప ఎన్నికలలో బీజేపీ ఎమ్మెల్యేలు గెలుపొందిన దుబ్బాక, హుజూరాబాద్ నియోజకవర్గాలలో ఇప్పటి వరకు ఎన్ని నిధులు ఖర్చు చేశారో, ఏం అభివృద్ధి చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే బీజేపీ నేతలకు కులాలు, మతాలు గుర్తుకొస్తాయని ధ్వజమెత్తారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాను ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు ఎన్ని నిధులు తీసుకొచ్చారు.

తనను గెలిపించిన ప్రజలకు ఏం చేశారో చెప్పగలరా? అని ప్రశ్నించారు. అభివృద్ధి లో పోటీ పడాలి తప్ప నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలకు ఏం మేలు జరగదని హితవు పలికారు. అభివృద్ధి పనులు ఏమైనా చేయాలంటే అది రాష్ట్ర ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా లేని విధంగా కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, ఆసరా పెన్షన్ ల పంపిణీ, రైతుబంధు క్రింద రైతులకు పంట పెట్టుబడి అందిస్తున్నామని తెలిపారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే ఆలోచనతో కులవృత్తులను ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరామరక్ష అన్న విశ్వాసంతో ప్రజలు ఉన్నారని, మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.



# 22,000 కోట్ల రూపాయలను ఒక సారి గ్రాంటు రూపంలో ఇచ్చేందుకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: సార్వజనిక రంగం లోని మూడు చమురు మార్కెటింగ్ కంపెనీల కు (పిఎస్ యు ఒఎమ్ సి లు) 22 వేల కోట్ల రూపాయల ఒక సారి గ్రాంటు రూపం లో ఇవ్వాలంటూ పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ తీసుకు వచ్చిన ప్రతిపాదన కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న ఈ రోజు న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ గ్రాంటు ను ఇండియన్ ఆయిల్ కార్పొరేశన్ లిమిటెడ్ (ఐవోసీఎల్) కు భారత్ పెట్రోలియం కార్పొరేశన్ లిమిటెడ్ (బిపిసిఎల్) కు మరియు హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేశన్ లిమిటెడ్ (హెచ్ పిసిఎల్) కు మధ్య పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ ఆమోదం ద్వారా పిఎస్ యు ఒఎమ్ సిల కు ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ పట్ల వాటి వచన బద్ధత ను కొనసాగించడంలో తోడ్పాటు లభించనుంది. దీనితో గృహసంబంధి ఎల్ పిజి సరఫరాల లో ఎటువంటి అంతరాయం ఎదురవదు; మేక్ ఇన్ ఇండియా ఉత్పాదన ల కొనుగోలు కు సమర్థన కూడా లభించగలదు. గృహ సంబంధి ఎల్ పిజి సిలిండర్ లను ఐఒసిఎల్, బిపిసిఎల్, హెచ్ పిసిఎల్ వంటి సార్వజనిక రంగం లోని చమురు మార్కెటింగ్ కంపెనీ ల ద్వారా వినియోగదారుల కు హేతుబద్ధమయిన ధరల కు సరఫరా చేయడం జరుగుతున్నది. 2020వ సంవత్సరం జూన్ మొదలుకొని 2022 జూన్ మధ్య కాలం లో ఎల్ పిజి యొక్క అంతర్జాతీయ ధర ల లో దాదాపు గా 300 ల శాతం పెరుగుదల నమోదైంది. ఏమైనప్పటికీ, వినియోగదారులకు అంతర్జాతీయ ఎల్ పిజి ధరల లో హెచ్చు తగ్గు ల ప్రభావం భారీ నుండి రక్షణ ను కల్పించడం కోసం గృహ సంబంధి ఎల్ పిజి ధరల లో ఈ వృద్ధి ని పూర్తి స్థాయి లో బదలాయించడం జరుగలేదు. తదనుగుణంగా పైన ప్రస్తావించిన కాలం లో స్వదేశీ ఎల్ పిజి ధర ల లో 72 శాతం మాత్రమే పెరుగుదల చోటు చేసుకొంది. దీనితో ఈ ఒఎమ్ సి లకు భారీ నష్టాలు వచ్చాయి.




# డిగ్రీపై ఇంటర్ ఎఫెక్ట్! ఇంటర్‌లో తగ్గిన ఉత్తీర్ణత శాతం- డిగ్రీలో నిండని సీట్లు

హైదరాబాద్, అక్టోబర్ 14: డిగ్రీలో సీట్లు నిండట్లే. గతేడాది కంటే కూడా ఈసారి చాలా తక్కువ సీట్లు భర్తీ అయ్యాయి. డిగ్రీ ప్రవేశాలకు ఆదరణ తగ్గుతుండటంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. ఈ విద్యాసంవత్సరం డిఈ అడ్మిషన్లపై ఇంటర్ ఫలితాల ప్రభావం కూడా పడిందని చెప్పాలి. దాంతో ఈ ఏడాది డిగ్రీలో చేరేవారు భారీగా తగ్గిపోయారు. ఉన్నత విద్యామండలి కౌన్సెలింగ్ గడువును పొడిగిస్తూ.. వస్తున్నా బీటెక్‌లో చేరుతున్నారు గానీ సాధారణ సాంప్రదాయ డిగ్రీ కోర్సుల్లో విద్యార్థులు చేరేందుకు ఇష్టపడట్లేదు. డిగ్రీలో ప్రవేశాల కోసం నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్ జులై 23న వెలువడింది. ఇప్పటికే మొదటి, రెండో, మూడో దశ సీట్ల కేటాయింపులు పూర్తికాగా, గురువారం స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ సీట్లను కేటాయించారు. మూడు దశల్లో కలిపి మొత్తం 1,50,662 సీట్లు భర్తీ అయ్యాయి. స్పెషల్ ఫేజ్‌లో 36,079 సీట్లను కేటాయించారు. అంటే ఇప్పటి వరకు నాల్గు విడతలు కలుపుకొని కేవలం 1,86,741 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. రాష్ట్రంలో దాదాపు వెయ్యికి పైగా కాలేజీలు ఉంటే అందులో 978 ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ద్వారా డిగ్రీ సీట్లను భర్తీ చేస్తారు. ఇందులో మొత్తంగా దాదాపు 4.60 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. అయితే ఇప్పటి వరకు జరిపిన నాలుగు విడతల్లో నిండిన సీట్లు కేవలం 1.86 లక్షలే. ఏటా డిగ్రీలో దాదాపు 2.50 లక్షల సీట్లు నిండుతు న్నాయి. అలాగే 2.10 లక్షల సీట్లు మిగిలిపోతున్నాయి. ఈ సారి నాలుగు విడతలు కలుపుకున్నా కనీసం 2 లక్షల సీట్లు దాటలేదు. మొత్తం 4.60 లక్షల సీట్లల్లో ఇంకా 2.73 లక్షల సీట్లు మిగిలే ఉన్నాయి. ఈ సారి డిగ్రీలో అడ్మిషన్లపై ఇంటర్ ఫలితాలు ప్రభావం చూపాయి. గత రెండేళ్లు కరోనా కారణంగా ఇంటర్‌లో పరీక్షలు లేకుండా పాస్ కావడం, పాస్ మార్కులు కలపడం లాంటివి జరిగాయి. దాంతో డిగ్రీలో అడ్మిషన్లు భారీగా పెరిగాయి. కానీ ఈసారి ఈ ఏడాదిలో ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం బాగా తగ్గింది. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 67.16 శాతం మందే ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో మొత్తం 4,42,895 మంది పరీక్ష రాయగా అందులో 2,97,458 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలికలు 75.33 శాతం, బాలురు 59.21 శాతం పాసయ్యారు. ఇందులో కొంత మంది ఎంసెట్ తదితర కోర్సులవైపు వెళ్లగా మిగిలినవారు మాత్రమే డిగ్రీలో చేరిన పరిస్థితి ఉంది. దీంతో ఈసారి డిగ్రీలో అడ్మిషన్లు 2 రెండు లక్షలు కూడా దాటలేదని అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా ఇంకా ఎంసెట్ రెండో దశ కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతునే ఉంది. సీట్ల కేటాయింపు రెండ్రోజుల్లో చేపట్టనున్నారు. ఒకవేళ వారికి ఎంసెట్‌లో సీటు రాకుంటే డిగ్రీలో చేరే అవకాశం ఉంది. దీనికోసం స్పాట్ అడ్మిషన్లను చేపట్టే వీలుంది. బీఏ ఆర్ట్స్ లాంటి కోర్సుల్లో చాలా మంది విద్యార్థులు చేరడంలేదు. దాంతో అడ్మిషన్లు కాలేజీల్లో మిగిలిపోతున్నాయి. విద్యార్థులు చేరని కోర్సులను, సెక్షన్లను ఈసారి రద్దు చేసిటన్లు ఉన్నత విద్యామండలి అధికారులు చెప్పారు. దీంతో రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో లక్ష వరకు సీట్లను ఫ్రీజ్ (హోల్డ్) చేశారు. మొత్తం 4.60 లక్షల సీట్లల్లో లక్ష సీట్లకు కోతపడింది. కాలేజీల్లో 15 అడ్మిషన్ల లోపు ఉండే కోర్సులు, సెక్షన్లు బ్లాక్ చేశారు. అయితే వచ్చే ఏడాదిలో మాత్రం హోల్డ్‌లో పెట్టిన ఈ లక్ష సీట్లను అందుబాటులోకి తేనున్నారు. ఆ సీట్లలో కోర్సులు కన్వర్షన్ చేసుకుని నడిపించుకునేందుకు కాలేజీ యాజమాన్యాలకు అధికారులు అవకాశం కల్పించనున్నారు.

# రాజగోపాల్ రెడ్డి స్వార్థంతోనే మునుగోడు ఉప ఎన్నిక : మంత్రి మల్లారెడ్డి




హైదరాబాద్, అక్టోబర్ 14: మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వార్థంతోనే ఉప ఎన్నిక వచ్చిందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం ఆరెగూడెంలో నిర్వహించిన ప్రచారంలో ఇంటింటికి తిరిగి టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. దుబ్బాక, హుజూరాబాద్ లో గెలుపొందిన బీజేపీ నేతలు చేసిందేమీ లేదన్నారు. మునుగోడు ప్రజలను మోసం చేసిన రాజగోపాల్‌రెడ్డి ఒక 420 అని చెప్పారు. ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలుపు తథ్యమని స్పష్టం చేశారు. నాంపల్లి మండలంలో మంత్రి సబిత ఇంద్రారెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలను వివరించారు. మునుగోడు అభివృద్ధి చెందాలంటే టీఆర్ఎస్‌కే పట్టంకట్టాలన్నారు. కూసుకుంట్లను మరోసారి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఇక పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నారాయణపురం మండలంలోని గిరిజన తండాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

# జొమాటోను ప్రభుత్వం నిర్వహించడంలేదు, ఇళ్లకు ఆహార పంపిణీ కుదరదు: యూపీ కలెక్టర్



లక్నో, అక్టోబర్ 14: బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌కు చెందిన కలెక్టర్ వరద బాధితులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జొమాటోను ప్రభుత్వం నిర్వహించడం లేదన్న ఆయన ప్రతి ఇంటికి ఆహారం, సహాయక సామగ్రి పంపిణీ చేయడం కుదరదని అన్నారు. స్థానికులు ఒక సమయం నిర్ణయించుకుంటే శిబిరం వద్ద ఆహారం వండి వడ్డిస్తారనీ చెప్పారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. ప్రత్యేక సమావేశం నిర్వహించిన సీఎం యోగి ఆదిత్యనాథ్ వరద బాధితులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

ఈ నేపథ్యంలో అంబేద్కర్ నగర్ జిల్లా కలెక్టర్ శామ్యూల్ పాల్ ఆ జిల్లాలోని వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు. వరద బాధితులతో సమావేశమై వారితో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాల వద్దకు వారు రావాలని చెప్పారు. స్థానికులు ఒక సమయం నిర్ణయించుకుంటే అక్కడే ఆహారం వండి వడ్డిస్తారని తెలిపారు. 'జొమాటోను ప్రభుత్వం నిర్వహించడం లేదు. ప్రతి ఇంటికి ఆహారం, సహాయక సామగ్రి పంపిణీ చేయడం కుదరదు' అని అన్నారు. ప్రజలకు సహాయం కోసం వరద సహాయక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అక్కడికి వస్తేనే ఆహారం వండి పంపిణీ చేస్తామని, జొమాటో మాదిరిగా ఇంటింటికి ఆహారం పంపిణీ చేయబోమని ఆయన అన్నారు.

మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కలెక్టర్ శామ్యూల్ పాల్ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. 'కలెక్టర్ సార్ కోపం తెచ్చుకోకండి. వరద బాధితులు ఇప్పటికే కష్టాలు ఎదుర్కొంటున్నారు. వారికి 'జొమాటో' అంటే ఏమిటో కూడా తెలియదు. వారికి సహాయం చేయండి. వారికి అర్థమయ్యేలా చెబితే సంతోషిస్తారు' అని ఒకరు వ్యాఖ్యానించారు.

# సీపీఐ మహాసభలతో జాతీయ రాజకీయాల్లో పెనుమార్పులు : రాష్ట్ర కార్యదర్శి




వరంగల్, అక్టోబర్ 14: విజయవాడలో జరుగనున్న సీపీఐ జాతీయ మహాసభలు జాతీయ రాజకీయాలల్లో పెను మార్పులను తీసుకురానున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. ఈ నెల 14 నుంచి 18 వరకు విజయవాడలో జరుగనున్న సీపీఐ మహాసభలకు వెళ్లే ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యకర్తలతో కూడిన ప్రత్యేక రైలును ఆయన వరంగల్ రైల్వే స్టేషనులో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 24 వ జాతీయ మహాసభలు విజయవాడలో జరుగుతున్నాయని, తొలి రోజు బహిరంగ సభను విజయవంతం చేయడానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు, కార్మిక ,కర్షకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మహాసభలు జాతీయ రాజకీయాల్లో పెను మార్పులను తీసుకురానున్నాయని వెల్లడించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, రాజ్యాంగ విలువల ధ్వంసంపై ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయని తెలిపారు.

మైనారిటీ వర్గాల పై దాడులు, ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధుల కొనుగోళ్లు లాంటి అప్రజాస్వామిక, ప్రజా వ్యతిరేక విధానాలపై మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర నాయకులు టి. వెంకట రాములు, వరంగల్,హనుమకొండ జిల్లాల నాయకులు, కార్యకర్తలు విజయవాడకు బయలు దేరిన వారిలో ఉన్నారు.

# జో బైడెన్‌కు 50 శాతం డిస్కౌంట్ ఇచ్చిన మెక్సికన్ రెస్టారెంట్

న్యూయార్క్ , అక్టోబర్ 14: టాకోస్, బరిటోస్, క్యుసడిలాస్ వంటి మెక్సికన్ ఫుడ్‌ను చాలా మంది ఇష్టపడుతుంటారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా చికెన్ క్యుసడిలాస్‌ను ఇష్టంగా తింటారు. ఓ రెస్టారెంట్ నుంచి చికెన్ క్యుసడిలాస్‌ను కొనుగోలు చేస్తున్న వీడియోను జో బైడెన్ తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేశారు.

ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బైడెన్ లాస్‌ఏంజెల్స్‌లోని టాకోస్ 1989 అనే మెక్సికన్ రెస్టారెంట్‌కు వెళ్లారు. బైడెన్ నేరుగా ఆర్డర్ తీసుకుంటుడటం ఈ వీడియోలో కనిపించింది. ఆర్డర్‌కు చెల్లించాల్సిన మొత్తం గురించి బైడెన్ అడగ్గా 50 శాతం డిస్కౌంట్ లభించిందని క్యాషియర్ బైడెన్‌కు చెప్పాడు.

# సికింద్రాబాద్‌లో పట్టపగలే చైన్ స్నాచింగ్..

హైదరాబాద్, అక్టోబర్ 14: సికింద్రాబాద్ పరిధిలోని గోపాలపురం పోలీసు స్టేషన్‌లో దారుణం చోటు చేసుకుంది. పట్టపగలే గొలుసు దొంగతనం జరిగింది. ఉదయం 10.50 గంటల ప్రాంతంలో ఇద్దరు మహిళలు రోడ్డుపై నిల్చున్నారు. బ్లూ కలర్ టీ షర్ట్ ధరించిన ఓ వ్యక్తి అటుగా వచ్చి, ఓ మహిళ మెడలో ఉన్న బంగారం గొలుసును లాక్కెళ్లాడు.

అప్రమత్తమైన మహిళలు అతన్ని వెంబడించారు. అక్కడే ఉన్న ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ కూడా దొంగను పట్టుకునేందుకు పరుగెత్తిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. మొత్తానికి చైన్ స్నాచర్‌ను స్థానికులు పట్టుకుని, పోలీసులకు అప్పగించారు. బంగారం గొలుసును స్వాధీనం చేసుకుని, మహిళలకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ప్రకాశం జిల్లాలో ఘోరం.. లారీని ఢీకొన్న కారు, ముగ్గురు మృతి



అమరావతి: అక్టోబర్ 14:ఏపీలోని ప్రకాశం జిల్లాలో ఘోరం జరిగింది. ఒంగోలు సమీపంలోని రైజ్ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద ఇవ్వాల ఉదయం లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒంగోలుకు చెందిన ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. అయితే.. వారు చెన్నై నుంచి ఒంగోలు వస్తున్నారు. మరికొద్ది సేపట్లో ఇంటికి చేరుకుంటారు అనగా ప్రమాదానికి గురయ్యి ప్రాణాలు కోల్పోయారు.

ముందు వెళ్తున్న లారీని కారు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు చనిపోయారు. మృతి చెందిన వారు ఒంగోలుకి చెందిన పవన్, పరమేశ్, శ్రీన గా గుర్తించారు. వీరు చెన్నై నుండి ఒంగోలు వస్తుండగా ఇవ్వాల (శుక్రవారం) ఉదయం ఈ ఘటన జరిగింది. మరికొద్దిసేపట్లో ఇంటికి చేరుకుంటారు అనగా యాక్సిడెంట్‌లో ప్రాణాలు కోల్పోయారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మునుగోడు ఎన్నికలకు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్లు-కనిపించని పలువురు పేర్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: మునుగోడు ఉప ఎన్నికల్లో 38మంది స్టార్ క్యాంపెయినర్లు-కనిపించని జగ్గారెడ్డి పేమునుగోడు ఉప ఎన్నికల బరిలోకి దిగింది కాంగ్రెస్ పార్టీ. కాగా ఈ పార్టీ తరపున ప్రచారం చేసేందుకు 38 మంది నేతలను స్టార్ క్యాంపెయినర్లుగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.

38 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శుక్రవారం విడుదల చేశారు. ఈ జాబితాలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మాణిక్కం ఠాగూర్, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, టీ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, రోహిత్ చౌదరి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి, వి. హన్మంతరావు, జానా రెడ్డి, షబ్బీర్ అలీ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మధు యాష్కీ గౌడ్, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జీవన్ రెడ్డి, రేణుకా చౌదరి, బలరామ్ నాయక్, కొండా సురేఖ, సీతక్క, గీతారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, సంపత్ కుమార్, శంకర్ నాయక్ తదితరులున్నారు. జాబితాలో ఇంకా చాలా మంది నేతలున్నా వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో ఉన్న జగ్గారెడ్డి పేరు కనిపించకపోవడం గమనార్హం. అదే జిల్లాకు చెందిన మల్లు రవి పేరు కూడా జాబితాలో కనిపించలేదు.

# ఒంగోలు అత్యాచార ఘటనపై హోంమంత్రి తానేటి వనిత ఆరా

అమరావతి: అక్టోబర్ 14:రాష్ట్రంలోని ఒంగోలులో జరిగిన అత్యాచార ఘటనపై రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత ఆరా తీశారు. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి హోంమంత్రి వివరాలు తెలుసుకున్నారు. బాధితురాలికి అవసరమైన వైద్యం అందించాలని హోంమంత్రి ఆదేశించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని హోంమంత్రి ఆదేశించారు. ఇద్దరు నిందితులను గుర్తించామని పోలీసులు తెలిపారు. ఒకరిని అరెస్ట్ చేశామని, ఇంకొకరి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# 78 రోజులవేతనానికి సమానమైన ఉత్పాదకతతో ముడిపెట్టిన బోనస్ చెల్లింపునకు ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: రైల్ వే ఉద్యోగుల కు 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను ఉత్పాదకత తో ముడిపెట్టిన బోనస్ (పిఎల్ బి) చెల్లించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ఈ రోజు న ఎక్స్-పోస్ట్ ఫ్యాక్టో ఆమోదాన్ని తెలిపింది.

అర్హులైన రైల్వే ఉద్యోగుల కు పిఎల్ బి ని ప్రతి సంవత్సరం దసరా/ పూజ సెలవు దినాల కంటే ముందే చెల్లించడం జరుగుతుంటుంది. ఈ సంవత్సరం కూడా దాదాపు గా 11.27 లక్షల మంది నాన్ గజిటెడ్ రైల్ వే ఉద్యోగుల కు 78 రోజుల వేతనాని కి సమానమైనటువంటి పిఎల్ బి సొమ్ము ను చెల్లించడమైంది. అర్హత కలిగిన ప్రతి ఒక్క రైల్ వే ఉద్యోగి కి 78 రోజుల కు గాను ఇచ్చేటటువంటి అధికతమ సొమ్ము 17, 951 రూపాయలు గా ఉంది. పైన ప్రస్తావించిన సొమ్ము చెల్లింపు ను వివిధ శ్రేణుల లో చేయడమైంది. అవి ఎటువంటి శ్రేణులు అంటే, వాటి లో ట్రాక్ మేంటెనర్ లు, డ్రైవర్ లు, గార్డు లు, స్టేశన్ మాస్టర్ లు, సూపర్ వైజర్ లు, టెక్నీశియన్, టెక్నీశియన్ హెల్పర్, కంట్రోలర్, పాయింట్స్ మన్ లు, మినిస్టీరియల్ స్టాఫ్ మరియు ఇతర గ్రూప్ 'సి' స్టాఫ్ ఉన్నారు అన్నమాట.

రైల్ వే ఉద్యోగుల కు 78 రోజుల పిఎల్ బి చెల్లింపు తాలూకు విత్తీయ ఖర్చు 1832.09 కోట్ల రూపాయలు గా ఉండవచ్చని అంచనా వేయడఃమైంది. పీఎల్ బి చెల్లింపు తాలూకు పైన ప్రస్తావించినటువంటి నిర్ణయాన్ని కోవిడ్-19 తరువాతి సవాళ్ళ కారణం గా ఏర్పడ్డ ప్రతికూల విత్తీయ స్థితి లో కూడాను తీసుకోవడం జరిగింది.

చెల్లింపు జరిగినటువంటి పిఎల్ బి దినాల వాస్తవిక సంఖ్య అనేది నిర్ణీత ఫార్ములా ల ఆధారం గా తీసిన రోజు ల కంటే ఎక్కువ గా ఉంది. పిఎల్ బి ని చెల్లించడం అనే ప్రక్రియ రైల్ వే ల ప్రదర్శన ను మెరుగుపరచే దిశ లో పాటుపడేందుకు గాను రైల్ వే ఉద్యోగుల కు ప్రేరణ ను ఇచ్చేటటువంటి ప్రోత్సాహకం రూపం లో పనిచేస్తుంది.

# భూపాలపల్లి జిల్లాలో టైగర్ సంచారం..

వరంగల్,అక్టోబర్ 14:తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. జిల్లాలోని మల్హార్ మండలం మల్లారం పెద్ద గుట్టల సమీపంలో పులి రోడ్డు దాడుతుండగా లారీ డ్రైవర్ గమనించాడు. విషయం తెలిసిన స్థానికులు పులి సంచారంపై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. పశువులను మేపేందుకు అటవీ ప్రాంతాలకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరిక జారీ చేశారు. పెద్దపులి సంచరించిన విషయం తెలియడంతో ఆప్రాంత ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

# పోడు భూముల సమగ్ర సర్వేను పరిశీలించిన ఆత్మ కమిటీ చైర్మన్



ఖమ్మం, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండలం సాలెబంజర గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్నటువంటి పోడు భూముల సమగ్ర సర్వే కార్యక్రమంలో పాల్గొని ఫారెస్ట్ అధికారులతో, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ తో ఫోన్లో మాట్లాడి, పోడు భూమి రైతులు దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు సంబంధించిన గ్రామపంచాయతీ నందు దరఖాస్తు చేసుకున్న సర్వే వివరాలను క్లుప్తంగా పరిశీలించి అట్టి భూమిని నిష్పక్షపాతంగా సర్వే చేసి అట్టి వివరాలను గ్రామపంచాయతీ ద్వారా తీర్మానం చేయించి నివేదికను అధికారులకు అందజేయాలని వైరా ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, సూడా డైరెక్టర్ బండారు కృష్ణ, స్థానిక ఎంపిటిసి తేజావత్ కుమారి, ఫారెస్ట్ అధికారులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, షేక్ దాదాసాహెబ్, నాయకులు తేజావత్ మదన్, లకావత్ దేవేందర్, షేక్ జాన్ పాషా, బానోత్ రమేష్, బొడ వెంకన్న, మల్లికార్జునరావు, పాల్గొన్నారు.

# ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన మేయర్ నీరజ



ఖమ్మం, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 4 వ డివిజన్ నందు నాగరాజు చైతన్య చే నూతనంగా ఏర్పాటుచేసిన చైతన్య ఫుడ్ కోర్ట్ ను నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంబించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకీ అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో పెద్ద పెద్ద మహానగరాలలో ఉండే షోరూములు కంపెనీలు నగరానికి వచ్చి చేరుతున్నాయి. శుక్రవారం ఫుడ్ కోర్ట్ ఇక్కడ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం అన్నారు.

ఫుడ్ ఐటమ్స్ బిర్యానీ, డిగ్రీ కాఫీ, టీ మొదలగునవి లభిస్తాయని, ప్రొప్రైటర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్థానిక కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి సతీమణి 2 వ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇకముందు ఆకలి చావుల దుస్థితి రాకుండదు




మెదక్, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి):గర్భస్థ శిశువు నుండి వృద్ధాప్యంలో చనిపోయేవరకు ఆకలితో అలమటించకుండా ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కల్పలించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. అంతర్జాతీయ ఆహార దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రజావాణిలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ గతంలో సరైన వర్షాలు లేక పంటలు పండక ఆకలి చావులు చూశామని, ఇకముందు ఆకలి చావుల దుస్థితి రాకుండదనే ఉద్దేశ్యంతో ఈ రోజు ప్రపంచ ఆహార దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఆకాలిచావుల నివారణకు మన దేశంలో జాతీయ ఆహార భద్రత చట్టం 2013 ను అమలు చేస్తూ చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు, అంగన్వాడీ కేంద్రాలకు పాఠశాలలో మధ్యాన్నం బోజనానికి బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. జిల్లాలో 2 లక్షల 13 వేల రేషన్ కార్డు దారులకు ప్రతినెలా బియ్యం అందజేస్తున్నామన్నారు. రక్తహీనతతో ఆడపిల్లలు బాధపడుతున్నారని, ప్రతి ఒక్కరు సమతుల్యమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అప్పుడే ఆరోగమైన సమాజాన్ని నిర్మించిన వారమవుతామన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఆహార పదార్థాలు కలుషితమయ్యాయని, ఉన్నదాంట్లో నాణ్యమైన ఆహారపు అలవాట్లు చేసుకోవాలన్నరు. జంక్ ఫుడ్ తినవద్దని, సేంద్రీయ వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆకు కూరలు, కాయగూరలు, ఆహార ధాన్యాలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, వసతి గృహాల ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. అందరికి ఆహార భద్రత కల్పించాలన్నదే ఆహార భద్రత కమిషన్ లక్ష్యమని, చట్టం ద్వారా హక్కులు కూడా కల్పించిందని, ఆహారం అందకపోతే జిల్లా గ్రీవెన్సెస్ రిడ్రెస్సల్ అధికారైనా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి తగు చర్య తీసుకుంటామన్నారు. న్యూట్రిషన్ గార్డెన్ ల పై పిల్లలకు అవగాహన కలిగించాలని డీఈఓ కు సూచించారు. డీఆర్డీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ సరైన ఆహారం, సరైన వ్యక్తికీ సరైన సమయంలో అందుతున్నాదా చూడడమే ఆహార భద్రత కమిషన్ ధ్యాయమని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్క కుటుంబం ఆహార భద్రత పొందే హక్కు ఉందని అన్నారు. ప్రజలలో అవగాహన లేక కృత్రిమ ఆహార కొరత సృష్టిస్తూ హక్కులకు భంగం కలిగినప్పుడు వెంటనే అధికారులకు తెలపాలని సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఆహారంతో పాటు, గాలి, నీరు ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వాలు కూడా ఆహారం, ఆరోగ్య విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. జిల్లాలో షెల్టర్ హోమ్ లు ఏర్పాటు చేసి ఆహారాజాని అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో 104 మంది, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ 4, పోస్టర్లు 41, 3 నుండి 6 నిముషాల నిడివి గల షార్ట్ వీడియోలు 7 ఈ జిల్లా నుండి పంపారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు, అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాపికలను అదనపు కలెక్టర్ రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్ కుమార్, డీఎమ్ అండ్ హెచ్ ఓ విజయ నిర్మల, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, సెక్టోరల్ అధికారి సూర్యప్రకాష్, డి.డబ్ల్యూ.ఓ. బ్రహ్మాజీ, జిల్లా వినియోగదారులు ఫోరమ్ అధ్యక్షులు వెంకటేష్, అం కాణ్వాది టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# హిమాచల్‌ప్రదేశ్‌లోని ఊనా నుండి న్యూ ఢిల్లీకి వెళ్లే వందే భారత్ ఎక్స్ ప్రెస్‌కు ఆకుపచ్చ జెండాను చూపిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: ఊనా లోని అంబ్ అందౌరా నుండి న్యూ ఢిల్లీ కి వెళ్లే కొత్త వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రారంభిక ప్రయాణాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న ఆకుపచ్చటి జెండా ను చూపెట్టడం ద్వారా ఆ రైలు ను బయలుదేరదీశారు.

ప్రధాన మంత్రి వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు పెట్టెల ను పరిశీలించి, ఆ రైలు లో సదుపాయాలను గమనించారు. వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ఇంజిను కు చెందిన కంట్రోల్ సెంటరు ను కూడా శ్రీ నరేంద్ర మోదీ పరిశీలించారు. అలాగే ఊనా రైల్ వే స్టేశన్ లో ఆయన కలియదిరిగారు.

ప్రధాన మంత్రి హిమాచల్ ప్రదేశ్ లోని ఊనా జిల్లా లో గ అంబ్ అందౌరా రైల్ వే స్టేశను కు చేరుకొన్నప్పుడు ఆయన వెంట హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జయ్ రాం ఠాకుర్, హిమాచల్ ప్రదేశ్ గవర్నరు శ్రీ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్ లేకర్, రైల్వే శాఖ కేంద్ర మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ మరియు సమాచార-ప్రసార శాఖ కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ సింహ్ ఠాకుర్ లు ఉన్నారు.

ఈ రైలు ఆ ప్రాంతం లో పర్యాటకాని కి ప్రోత్సాహాన్ని ఇవ్వడం తో పాటుగా యాత్ర ను హాయి గాను, వేగం గాను పూర్తి చేసుకోనిస్తుంది. ఊనా నుండి న్యూఢిల్లీకి ప్రయాణ కాలం రెండు గంటల మేరకు తగ్గుతుంది. అంబ్ అందౌరా నుండి న్యూ ఢిల్లీ కి రాక పోక లు జరిపే ఈ రైలు దేశం లో మొదలుపెట్టిన నాలుగో వందే భారత్ రైలు అని చెప్పాలి. మరి ఇది మునుపటి వందే భారత్ రైళ్ల తో పోలిస్తే ఒక ఆధునిక వర్శన్ గా ఉంది. ఇది చాలా తేలికైంది. తక్కువ వ్యవధి లో అధిక వేగాన్ని అందుకొనే సామర్థ్యాన్ని కలిగివుంది. వందే భారత్ 2.0 లో మరిన్ని అదనపు సౌకర్యాల ను జతపరచడమైంది. ఈ రైలు కు కేవలం 52 సెకన్ లలో గంట కు 100 కిలోమీటర్ వేగాన్ని అందుకోగలగడం వంటి మెరుగైన లక్షణాల ను సంతరించడమైంది. ఈ రైలు గంట కు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని అందిపుచ్చుకొంటుంది. ఈ సరికొత్త వందే భారత్ ఎక్స్ ప్రెస్ బరువు ను ఇదివరకటి 430 టన్నుల వర్శన్ తో పోల్చి చూసినప్పుడు 392 టన్నుల బరువే ఉంటుంది. దీనిలో వై- ఫై కంటెంట్ ఆన్- డిమాండ్ సౌకర్యం సైతం లభిస్తుంది. ప్రతి ఒక్క రైలు పెట్టె లో 32 అంగుళాల తెర లు ప్రయాణికులకు సమాచారం తో పాటు వినోదాన్ని కూడా అందిస్తాయి. మునుపటి వర్శన్ లో 24 అంగుళాల తెర లు అమర్చడమైంది. వందే భారత్ ఎక్స్ ప్రెస్ పర్యావరణ పరం గా చూసినప్పుడు ప్రయాణికుల కు అనుకూలం గా ఉంటుంది. ఎలాగంటే దీని లోని ఏసీ లు శక్తి ని 15 శాతం అధికం గా ఆదా చేయగలుగుతాయి. దీని లోని ట్రాక్శన్ మోటారు కు ధూళి రహిత స్వచ్ఛ శీత గాలి ని వెలువరించే సదుపాయం కల్పించడం తో దీనిలో ప్రయాణించడం మరింత సుఖప్రదం గా ఉంటుంది. ఇదివరకటి వందే భారత్ రైలు లో ఎగ్జిక్యూటివ్ క్లాస్ లో ప్రయాణించే వారికి మాత్రమే అందించిన సైడ్ రిక్లైనర్ సీట్ సౌకర్యాన్ని ఇప్పుడు అన్ని క్లాసుల కు అందుబాటు లోకి తీసుకురావడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ రైలు పెట్టెల కు 180 డిగ్రీ లు వంపు తిరిగే సీట్ ల సౌకర్యాన్ని కూడా కల్పించడమైంది.

వందే భారత్ ఎక్స్ ప్రెస్ యొక్క కొత్త రూపు రేఖల లో భాగం గా గాలి ని శుభ్రపరచడం కోసం రూఫ్ మౌంటెడ్ పేకేజ్ యూనిటు (ఆర్ఎంపియు) లో ఒక ఫోటో కేటలిటిక్ అల్ట్రా వాయ్ లెట్ ఎయర్ ప్యూరిఫికేశన్ సిస్టమ్ ను నెలకొల్పడమైంది. చండీగఢ్ లోని సెంట్రల్ సైంటిఫిక్ ఇన్ స్ట్రుమెంట్స్ ఆర్గనైజేశన్ (సిఐఎస్ఒ) సిఫారసు చేసిన ప్రకారం ఈ వ్యవస్థ ను రూపుదిద్దడమైంది. ఆర్ఎమ్ పీయు యొక్క రెండు చివరల లోను దీనిని అమర్చడమైంది. వీచే గాలి లో మరియు తిరిగి బయటకు పోయే గాలి లో రోగకారక క్రిములు, కీటకాలు, సూక్ష్మ జీవులు, వైరస్ లు వంటి వాటి ని వడగట్టి, స్వచ్ఛమైన వాయువు ను అందించడానికే ఈ ఏర్పాటు ను చేయడమైంది.

వందే భారత్ ఎక్స్ ప్రెస్ 2.0 లో ప్రయాణికుల కు విమానం లో లభ్యం అయ్యేటటువంటి అనేక ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటు లో ఉంటాయి. దేశీయం గా రూపొందించిన అటువంటి ట్రైన్ కొలిజన్ అవాయిడెన్స్ సిస్టం అయిన 'కవచ్' సహా అత్యాధునిక సురక్ష సంబంధి పరికరాల ను ఈ రైలు కు జోడించడమైంది.

# దేశంలోనే మిషన్ భగీరథ గొప్ప పథకం : మంత్రి ఎర్రబెల్లి



వరంగల్,అక్టోబర్ 14:ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల్లో మిషన్ భగీరథ అనేక అవార్డులు సాధించిన సందర్భంగా ఆ శాఖకు చెందిన పలువురు ఇంజనీరింగ్, ఇతర అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘనంగా సన్మానించి, అభినందించారు. వరంగల్ ? హనుమకొండ ? చింటగట్టు లోని మిషన్ భగీరథ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రి ఎర్రబెల్లి మిషన్ భరిత కార్యాలయం, నీటి శుద్దీకరణ, నాణ్యత ప్రమాణాలు పరీక్షలు, పంపిణీ వంటి ఇతర అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. ప్రతి మనిషి నిత్యావసర నీళ్లు, శుద్ధి చేసిన, పరిశుభ్రమైన మంచినీటిని అందించడంలో గత ప్రభుత్వాలు విఫలం అయ్యాయి.

మోటార్లు, స్టార్లు, ట్రాన్స్ ఫార్మర్ లు కాలిపోయేవని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులు తన పదవీ కాలం నీళ్లు ఇవ్వడానికి సరిపోయేది కాదు అన్నారు. సీఎం కేసీఆర్ ఏ ముహూర్తాన ఈ కార్యక్రమం చేపట్టాడో కానీ అద్భుతమైన పథకాన్ని మొదలు పెట్టాడు అన్నారు. నేను అసెంబ్లీలో ప్రతిపక్షంలో ఉండగా అనేక సార్లు ప్రశ్నించాను అన్నారు. కేసీఆర్ కాస్త ఓపిక పట్టమని చెప్పేవారు.. మిషన్ భగీరథ కార్యక్రమం అమలు చూసి, నేను టీఆర్ఎస్ లో చేరాను అన్నారు. సీఎం కేసీఆర్, కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి, స్మితా సబర్వాల్ తదితరులు బాగా కష్ట పడ్డారని గుర్తు చేశారు. వాళ్లకు కృతజ్ఞతలు, అభినందనలు అన్నారు. నేను ఈ శాఖకు మంత్రిగా వచ్చే సరికి, మిషన్ భగీరథ స్థిరీకరణ జరిగింది. ఇప్పుడు అద్భుత ఫలితాలు వచ్చాయి. వాటిని మనం ఇవ్వాళ అనుభవిస్తున్నాం, ఆ కారణంగానే అవార్డుల మీద అవార్డులు వస్తున్నాయి అన్నారు. మనం ఇస్తున్న మంచినీరు స్వచ్ఛమైనవి, ఆరోగ్య కరమైనవి, కేంద్రం పార్లమెంటులో లిఖిత పూర్వకంగా మన రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ గా చెప్పింది. ఇప్పటి వరకు 53 అవార్డులు వచ్చాయి. స్మితా సబర్వాల్ మాట్లాడుతూ.. అవార్డులు రావడంలో అందరి కృషి ఉంది, అత్యంత ప్రతిభావంతంగా పని చేస్తున్న మిషన్ భగీరథ సిబ్బందికి, అధికారులకు అభినందనలు అన్నారు. ఇంత గొప్ప శాఖకు నేను ఇంచార్జీ గా ఉన్నందుకు గర్వ పడుతున్నాను అన్నారు.

# బాలికలు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి




మెదక్, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి):బాలికలు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలికల మైనారిటీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ "ప్రస్తుత సమయం మాది - మా హక్కులు మా భవిష్యత్" అనే అంశం తో ఈ సంవత్సరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. అవకాశాలు కల్పిస్తే బాలికలు అన్ని రంగాలలో రాణిస్తారని వారు సాధించలేనిది ఏమీ లేదని అన్నారు. స్వతంత్రంగా తమ కాళ్ళపై తాము నిలబడ్డప్పుడే స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలుగుతారని అందుకుగాను ఉన్నత విద్య ఒకటే మార్గమని, కాబట్టి బాలికలు సమాజంలోని పరిస్థితులను అధిగమించి నూతన ఆలోచనా విధానంతో, నమ్మకంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

బాలికలు ఆటలు, వ్యాయామం ద్వారా శారీరక దృఢత్వాన్ని, చదువు ద్వారా ఆర్థిక, సామాజిక ఎదుగుదలను సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వము కూడా మహిళల విద్యాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకొని ఒక శాస్త్రవేత్త, ఒక డాక్టర్, పి.వి.సింధు, మేరీ కోమ్ లా అన్ని రంగాలలో ప్రతిభ కనబరచాలని అన్నారు. నేటి అమ్మాయిలే రేపటి అమ్మలుగా మారుతారని వారు చదువుకుంటేనే వ్యవస్థ బాగుంటుందని, అమ్మగా సమాజానికి మంచిప్రవర్తన, నడవడిక గల పౌరులను అందించవలసిన భాద్యత మీపై ఉందన్నారు. నేటి సమాజంలో బాలికలు లింగ అసమానతలు ఎదుర్కొంటున్నారని, విద్య, పోషణ, హింస, బాల్యవివాహాలు, లైంగిక, శారీరక వేధింపులకు గురవుతున్నారని, బాలికల సంరక్షణపై గ్రామస్థాయి నుండి ప్రజలను చైతన్యపరచాలని అధికారులకు సూచించారు. బాలికలు, మహిళలు తమ హక్కులు, రక్షణ కోసం కోసం ప్రభుత్వం చేసిన చట్టాలు తెలుసుకోవాలని, ఏదైనా సమస్య ఎదురైతే 1098 కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లా మహిలా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ చదువుతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ఆడపిల్లలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. 10 వ తరగతితో చదువు ఆపేయకుండా ఉన్నత చదువులు చదవాలని, 18 సంవత్సరాల తరువాతే వివాహం చేసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో గెలుపొందిన విజేతలకు ప్రతిమ సింగ్ జ్ఞాపికలు అందజేశారు. జిల్లా మైనారిటీ అధికారి జెంలా నాయక్ మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పఢావో అనే నినాదంతో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే అన్ని విషయాలపై అవాహగానా పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజయనిర్మల, కళాశాల ప్రధానాచార్యులు కవిత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతిఇనిది, విద్యార్థినులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా వాసి శ్యామ్ సుందర్‌కు సన్మానం

మెదక్, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి):గుజరాత్ లో జరిగి న 36వ జాతీయ స్థాయి క్రీడలలో సాఫ్ట్ బాల్ క్రీడా టెక్నీకల్ అఫిషల్ గా పాల్గొన్న మెదక్ జిల్లా వాసి శ్యామ్ సుందర్ ,,(PET ZPHS MANOHARABAD )ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ శుక్రవారం తన ఛాంబర్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెల 26 నుండి ఈ నెల 12 వరకు గుజరాత్ లో జరిగి జాతీయ క్రీడలలో జిల్లా నుండి ఎంపిక కావడం ముదాహామని, ఇకముందు జాతీయ స్థాయిలో జిల్లా నుండి మరింత మంది రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్, జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆయా కోర్సులలో వృత్తి నైపుణ్య శిక్షణ

మెదక్, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి):జిల్లాలోని వెనుకబడిన కులాల, ఎం బి సి కులాలకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులకు ఐసిఐసిఐ అకాడమీ ఫర్ స్కిల్స్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆయా కోర్సులలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వటం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కేశురామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెటింగ్, రిటైల్ అమ్మకాలు, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, రెఫ్రిజిరేటర్,ఏ సి మరమత్తులలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కాగా 8 నుండి డిగ్రీ వరకు చదువుకున్నవారు అర్హులని ఆయన తెలిపారు. అభ్యర్థులు మీ సేవ ద్వారా ధృవీకరించ బడిన కుల, ఆదాయ, ఆధార్, విద్య అర్హత ధృవ పత్రాలను జత పరుస్తూ ఐసిఐసిఐ అకాడమీ ఫర్ స్కిల్స్, హైదరాబాద్, 3వ అంతస్తు, జెవిఐటి టవర్, తెలంగాణ అసెంబ్లీ ఎదురుగా నాంపల్లి, హైదరాబాద్ – 500004 చిరునామాకు ఈ నెల 23 లోగా సమర్పించాలని, ఇతర పూర్తి వివరాలకు సెల్ నెం. 9912111129,9989289569 లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్.. పెద్దపల్లి డీసీపీ రూపేష్



కరీంనగర్, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి): నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేస్తున్నామని పెద్దపల్లి డీసీపీ రూపేష్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప కూడలిలో వాహనాల తనిఖీ నిర్వహించి నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేయడంతో పాటు ధృవీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ? ఇకపై ప్రతి రోజూ వాహనాల తనిఖీ నిర్వహిస్తామన్నారు. వాహన దారులు తప్పని సరిగా రవాణా శాఖ నిబంధనలు పాటించాలన్నారు.

మైనర్ లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో స్పీడ్ గన్ లు ఏర్పాటు చేశామని, అతి వేగంగా వెళితే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతో పాటు జరిమానాలు తప్పవన్నారు. తనిఖీల్లో సిఐ లు ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్, ఎస్ఐ లు రాజేష్, శ్రీనివాస్, దత్తు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# గో దర్శనం విశిష్టతను భక్తులకు తెలిపేలా ఏర్పాట్లు : ఈవో ధర్మారెడ్డి



తిరుపతి, అక్టోబర్ 14: : అలిపిరి నుంచి నడక మార్గం , వాహనాల్లో తిరుమలకు వచ్చే భక్తులు గోమాత దర్శనం చేసుకున్నాకే తిరుమల స్వామి దర్శనానికి వెళ్లేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. అలిపిరి వద్ద టీటీడీ నిర్మించిన సప్త గో ప్రదక్షణ మందిరం, వేణుగోపాల స్వామి ఆలయం, శ్రీవారి పాదాల మండపాన్ని శుక్రవారం పరిశీలించారు .

గో దర్శనం తర్వాత శ్రీవారి దర్శనం చేసుకోవడం శ్రేష్ఠమనే విషయం, గో పూజ విశిష్టతను భక్తులకు వివరించేలా తగినన్ని బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. గోప్రదక్షిణ మందిరం పరిసర ప్రాంతాలు మరింత పచ్చదనం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు . అంతకు ముందు ఈవో ధర్మారెడ్డి టీటీడీ గో శాలను సందర్శించారు . అక్కడ జరుగుతున్న ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ , నెయ్యి తయారీ కేంద్రం నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు .

డిసెంబర్ లోగా పనులు పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అగరబత్తుల తయారీ కేంద్రం పరిశీలించారు. ఉత్పత్తి పెంచడానికి అవసరమైన యంత్రాలు, సదుపాయాలు సమకూర్చుకోవాలని సూచించారు .

# ఇద్దరు విద్యార్థులకు మరియు టీచర్లకు సన్మానం



మెదక్, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి):గత సెప్టెంబర్ 14, 15 తేదీలలో ఢిల్లీలోని ప్రగతి మైదాన్ లో నిర్వహించిన జాతీయ స్థాయి ఇన్స్ పైర్ మనకు ప్రదర్శనలో పాల్గొన్న జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ శుక్రవారం తన ఛాంబర్ లో సన్మానించారు. వెల్దండ మండలం మంగళపర్తి జిఖఉూ పాఠశాలకు చెందిన శిరీష, తూప్రాన్ ZPHS పాఠశాలకు చెందిన ధనుష్ లతో పాటు గైడ్ టీచర్లను సన్మానిస్తూ అభినందించారు. వీరు గత ఫిబ్రవరి మాసంలో రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో ప్రతిభ కనబర్చినందున జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులలో ప్రోజెక్టుల పనితీరుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి గైడ్ టీచర్లు రజిత, నరేందర్, ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష కొరకు 8వ తరగతి చదువుచున్న విద్యార్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు

మెదక్, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి):2022-23 సంవత్సరానికి గాను నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష కొరకు 8వ తరగతి చదువుచున్న విద్యార్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులను ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఆహ్వానిస్తున్నారని జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషద్, ఎయిడెడ్, వసతి సౌకరాలేని ఆదర్శ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులందరూ ఈ పరీక్ష వ్రాయుటకు అర్హులని ఆయన తెలిపారు. పరీక్ష రుసుము జనరల్ బి.సి. అభ్యర్థులకు 100, ఎస్సి,ఎస్టీ, వికలాంగుల అభ్యర్థులకు 50 చొప్పున ఆన్లైన్ లో ఎస్.బి.ఐ. కలెక్ట్ ద్వారా మాత్రమే చెల్లించాలని, డిమాండ్ డ్రాఫ్ట్ లు అంగీకరించబడవని ఆయన పేర్కొన్నారు. కావున అభ్యర్థులు http://bse.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ నెల 28 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రశాంత వాతావరణంలో ప్రిలిమినరీ పరీక్షలు

మెదక్, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి):ఈనెల 16 గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల చీఫ్ సమన్వయ అధికారి,అదనపు కలెక్టర్ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3,312 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయుటకు వీలుగా 7 కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని మౌలిక వసతులు కల్పించామని అన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటె 8106999625 లేదా 9391942254 నెంబర్లకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవలసిందిగా ఆయన సూచించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు ఉంటుంది కాబట్టి అభ్యర్థులు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన సమయం ప్రకారం ఉదయం 8 .30 గంటల నుండి పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తామని, 10 గంటల 15 నిమిషాల తర్వాత ఎవరిని అనుమతించమని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ గాని ,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కానీ తీసుకురాకూడదని, రైటింగ్ ప్యాడ్ కు కూడా అనుమతి లేదని, బూట్లు ధరించి రావద్దని సూచించారు. బ్లూ లేదా బ్లాక్ కలర్ బాల్ పాయింట్ పెన్ తో, హాల్ టికెట్ తో పాటు ఏదేని ఫోటో గుర్తింపు ఒరిజినల్ కార్డు వెంట తీసుకురావాలని స్పష్టం చేశారు.

# వై ప్రసాద్ హస్పిటల్ ప్రారంభం



ఖమ్మం, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం వైరా రోడ్డులో నూతనంగా వై ప్రసాద్ హస్పిటల్ ని మాజీ ఎమ్మెల్సీ సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ వై ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాజ్యసభ సభ్యులు గాయత్రి రవి లు భాగం హేమంతరావు హాజరై డాక్టర్ వై ప్రసాద్ రావు కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వై వెంకట ప్రశాంత్, డాక్టర్ నెట్టెం సింధూర, డాక్టర్ పద్మజ, తదితురులు పాల్గొన్నారు.

# 5జీ సర్వీసుల కోసం అధిక మొత్తం చెల్లించేందుకు విముఖత

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: భారత్‌లో ఎంపిక చేసిన నగరాల్లో 5జీ సేవలు అందుబాటులోకి రాగా ప్రస్తుత 4జీ సేవల కంటే అధిక మొత్తం చెల్లించేందుకు సిద్ధంగా లేమని 5జీకి మారాలనుకునే వారిలో 43 శాతం మంది వెల్లడించారు. కాల్ డ్రాప్, నెట్‌వర్క్ సమస్యలు, తక్కువ వేగం వంటి సమస్యలు అధిగమించగలిగితే 5జీకి మారేందుకు పలువురు స్మార్ట్‌ఫోన్ యూజర్లు ముందుకొస్తారని ఓ నివేదిక వెల్లడించింది. 5జీ సేవల కోసం పది శాతం అధిక టారిఫ్ చెల్లించేందుకు తాము సిద్ధమని 43 శాతం మంది సంకేతాలు పంపారని ఆన్‌లైన్ కమ్యూనిటీ ప్లాట్‌ఫాం లోకల్‌సర్కిల్స్ నివేదిక వెల్లడించింది.

5జీ కోసం 25 నుంచి 50 శాతం చెల్లించేందుకు కేవలం రెండు శాతం మందే మొగ్గుచూపారు. ఇక 4జీ స్పీడ్స్ కనెక్టివిటీ, ప్రాంతాన్ని బట్టి 40-50 ఎంబీపీఎస్ వేగం సపోర్ట్ చేస్తుండగా 5జీ సర్వీసులు 300ఎంబీపీఎస్ స్పీడ్స్‌ను సపోర్ట్ చేస్తాయని చెబుతున్నారు. ఇక భారత్‌లో తొలుత 5జీ సేవలను హైదరాబాద్, గురుగ్రాం, సిలిగురి, కోల్‌కతా, లక్నో, పూణే, ముంబై, గాంధీనగర్, జామ్‌నగర్, ఢిల్లీ, చండీఘఢ్, వారణాసి, చెన్నై, బెంగళూర్, అహ్మదాబాద్ నగరాల్లో అందించేందుకు రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ సన్నాహాలు చేపట్టాయి.

మరోవైపు ఈ ఏడాదిలో 5జీకి మారేందుకు సర్వే పలుకరించిన వారిలో కేవలం 5 శాతం మందే సంసిద్ధత వ్యక్తం చేశారు. ఇక 20 శాతం మంది తమకు ఇప్పటికే 5జీ డివైజ్ ఉందని చెప్పుకొచ్చారు. మరో నాలుగు శాతం మంది 5జీ స్మార్ట్‌ఫోన్‌ను ఈ ఏడాది కొనుగోలు చేస్తామని చెప్పగా 20 శాతం మంది వచ్చే ఏడాది 5జీ స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేస్తామని తెలిపారు. భారత్‌లో స్మార్ట్‌ఫోన్ వినియోగించే 50 కోట్ల మంది యూజర్లలో ఈ ఏడాది చివరి నాటికి 10 కోట్ల మంది 5జీ డివైజ్‌ను కలిగిఉంటారని భావిస్తున్నారు.

# 21వ శతాబ్దపు భారతదేశ ఆకాంక్షలను మా ప్రభుత్వం నెరవేరుస్తోంది

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనాలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపనతో పాటు ఉనా 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ' (ఐఐఐటీ)ని జాతికి అంకితం చేశారు. అంతకు ముందు ఉనాలోని అంబ్ అందౌరా నుంచి న్యూఢిల్లీ మధ్య నడిచే కొత్త 'వందే భారత్ ఎక్స్ ప్రెస్' రైలును ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి ముందుగా శ్రీ గురునానక్ దేవ్, ఇతర సిక్కుమత గురువులతోపాటు చింతపూర్ణి మాతకు పుష్పాంజలి ఘటించారు. ధన్‌తేరస్, దీపావళి పండుగల నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్‌కు బహుమతులివ్వడంపై ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంతో అన అనుబంధాన్ని గురు చేసుకుంటూ- హిమాచల్ ప్రదేశ్‌ను ప్రకృతి సౌందర్యానికి పట్టుగొమ్మగా అభివర్ణిస్తూ చింతపూర్ణి మాతకు శిరసాభివందనం చేయడం తన అదృష్టమని ప్రధాని వ్యాఖ్యానించారు.

రాష్ట్ర పారిశ్రామికీకరణ చరిత్ర లో నేడు ఒక సుదినమని ప్రధాన మంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో అనుసంధానం, విద్యా రంగాలను మెరుగుపరచడమే హిమాచల్‌లో తన పర్యటన ప్రధాన లక్ష్యమని వివరించారు. "ఇవాళ ఇక్కడ ఉనాలో దేశంలోని రెండో బల్క్ డ్రగ్స్ పార్క్ నిర్మాణం ప్రారంభమవుతోంది. దీంతోపాటు నేడు రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశాం. వీటన్నిటితో ప్రజలకు ఎంతో మేలు కలుగుతుంది" అని ఆయన అన్నారు. బల్క్ డ్రగ్స్ పార్కుల ఏర్పాటుకు ఎంపిక చేసిన రాష్ట్రాల్లో ఒకటిగా హిమాచల్‌ను ఎంపిక చేశామని ప్రధాని పేర్కొన్నారు. "బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటుకు ఎంపిక చేసిన మూడు రాష్ట్రాల్లో హిమాచల్ ఒకటిగా నిర్ణయించడం విశేషం. ఈ రాష్ట్రంపై మా ప్రేమకు, అంకితభావానికి ఇది నిదర్శనం" అని ఆయన అన్నారు. అదేవిధంగా హిమాచల్ ప్రదేశ్ నుంచి 'వందే భారత్' రైలును ప్రవేశపెట్టాలనే నిర్ణయం కూడా ఈ రాష్ట్రానికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలుపుతుందన్నారు. రాష్ట్రానికి చెందిన పూర్వతరాలు కనీసం రైలును కూడా చూడలేదని, అలాంటి ఇవాళ ఇక్కడినుంచి అత్యంత అధునాతన రైళ్లు నడుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. ఈ మేరకు ద్వంద్వచోదక ప్రభుత్వం ప్రజల ప్రగతికి కృషిచేస్తున్న తీరు సంతృప్తికరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

హిమాచల్ ప్రదేశ్ పౌరుల అవసరాలు, ఆకాంక్షలను మునుపటి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. "ఈ పరిస్థితి వల్ల మన తల్లులు, సోదరీమణులు ఎక్కువగా నష్టపోయారు'' అన్నారాయన. ఇప్పుడు కాలం మారిందని, ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజల అవసరాలను తీర్చడమేగాక వారి ఆశలు-ఆకాంక్షలను అత్యంత శ్రద్ధ, అంకితభావాలతో సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. "గత ప్రభుత్వాల హయాంలో ఏర్పడిన అభివృద్ధి అగాధాన్ని పూడ్చటమేగాక రాష్ట్ర భవిష్యత్తుకు మేం బలమైన పునాది వేస్తున్నాం" అని ఆయన అన్నారు.

అనేక దేశాలు, చివరకు గుజరాత్ వంటి కొన్ని రాష్ట్రాలు గత శతాబ్దంలోనే తమ పౌరులకు మరుగుదొడ్లు, గ్రామీణ రహదారులు, ఆధునిక ఆరోగ్య సంరక్షణ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాయని ప్రధానమంత్రి గుర్తుచేశారు. "కానీ, భారతదేశంలో మాత్రం సామాన్యులు ఈ ప్రాథమిక సంరక్షణ పొందడాన్ని కూడా మునుపటి ప్రభుత్వం కష్టతరం చేసింది. ఫలితంగా పర్వత ప్రాంతాలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఇంతకుముందు నేనిక్కడ నివసించిన సమయంలో ఇదంతా నేను చాలా సన్నిహితంగా చూశాను'' అని చెప్పారు. అయితే, "నవ భారతం నేడు గత సవాళ్లను అధిగమించి వేగంగా అభివృద్ధి సాధిస్తోంది. గత శతాబ్దంలోనే ప్రజలకు అందాల్సిన ప్రాథమిక సౌకర్యాలు ఇవాళగానీ అందుబాటులోకి రాలేదు. ఇకపై 20వ శతాబ్దపు సదుపాయాలను మీకు చేరువచేసి, హిమాచల్ ప్రదేశ్‌ను 21వ శతాబ్దంతో అనుసంధానిస్తాం" అని ప్రధాని ప్రకటించారు. గ్రామీణ రహదారులను రెట్టింపు వేగంతో నిర్మిస్తున్నామని, గ్రామ పంచాయతీలను బ్రాడ్‌బ్యాండ్తో సంధానిస్తున్నామని చెప్పారు. "మా ప్రభుత్వం ఇప్పుడు 21వ శతాబ్దపు భారతదేశ ఆకాంక్షలను నెరవేరుస్తోంది" అని పేర్కొన్నారు.

ఔషధ తయారీలో భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపడంలో హిమాచల్ ప్రదేశ్ కీలక పాత్ర పోషించిందని, ఇప్పుడు రాష్ట్రానికి అవకాశాలు మరింత పెరగబోతున్నాయని ప్రధాని తెలిపారు. "హిమాచల్ ప్రదేశ్‌లో తయారైన ఔషధ శక్తి ఎంతటితో ప్రపంచమంతా చూసింది" అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యం లో ఔషధ తయారీకి ముడి సరుకులను హిమాచల్ ప్రదేశ్‌లో ఉత్పత్తి చేయనున్నందున, మన దేశం ఇందుకోసం ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి గణనీయంగా తగ్గుతుందని ఆయన చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద జనౌషధి కేంద్రాల ద్వారా పేదలకు, అణగారిన వర్గాలకు ప్రభుత్వం ఏటా రూ.5 లక్షల మేర ఉచిత చికిత్సను అందిస్తున్నదని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. "ప్రజలకు నాణ్యమైన, సరసమైన వైద్య సంరక్షణను అందించే దిశగా ప్రభుత్వ చేపట్టిన కార్యక్రమానికి ఈ బల్క్ డ్రగ్ పార్క్ మరింత బలాన్నిస్తుంది" అని ఆయన తెలిపారు. "వ్యవసాయమైనా, పరిశ్రమ అయినా అభివృద్ధి వేగానికి ఊపునిచ్చేది అనుసంధానమే"నని శ్రీ మోదీ అన్నారు. ఈ సందర్భంగా 40 ఏళ్ల కిందట మంజూరైన నంగల్ డ్యాం-తల్వారా రైలుమార్గం పనులపై ప్రస్తుత ప్రభుత్వం సరైన రీతిలో శ్రద్ధ చూపేదాకా క్షేత్రస్థాయిలో ఎలాంటి పురోగతి లేకపోవడాన్ని ఆయన ఉదాహరించారు. ఈ నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ అంతటా రైల్వే అనుసంధానం మెరుగుకు ద్వంద్వచోదక ప్రభుత్వం కట్టుబడి ఉందని, నేడు 'మేడ్ ఇన్ ఇండియా' వందేభారత్ రైళ్లతో దేశం అనుసంధానితం అవుతున్న నేపథ్యంలో హిమాచల్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు.

వాగ్దానాలను నెరవేర్చడం, గడువుకు ముందే పనులు పూర్తిచేయడం వంటి కొత్త పని తీరు గురించి ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. "హిమాచల్ ప్రదేశ్ సామర్థ్యంకన్నా దాని పార్లమెంటరీ స్థానాల సంఖ్యకే లోగడ విలువ ఎక్కువగా ఉండేది. రాష్ట్రంలో విద్యా సంస్థల కోసం చాలా కాలం నుంచి మూలపడి ఉన్న డిమాండ్ అత్యవసరంగా పరిష్కరించబడింది. ఆ మేరకు ఐఐటీ, ఐఐఐటీ, ఏఐఐఎంఎన్ వంటి విద్యాసంస్థల ఏర్పాటు కోసం ద్వంద్వచోదక ప్రభుత్వం వచ్చేదాకా రాష్ట్రం ఎదురుచూడాల్సి వచ్చింది" అని ఆయన వ్యాఖ్యానించారు. హిమాచల్ ప్రదేశ్‌లో విద్యారంగ సంబంధిత కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో మేలుచేస్తాయని ప్రధాని చెప్పారు. ఉనాలో 'ఐఐఐటీ' శాశ్వత భవనం వల్ల విద్యార్థులకు మరింత ఊరట లభిస్తుందన్నారు. లోగడ ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని, మారుతున్న పని సంస్కృతికి మరింత ఊతమిచ్చేలా దీన్ని జాతికి అంకితం చేస్తున్నామని ప్రకటించారు. మహమ్మారి సవాళ్లు ఎదురైనప్పటికీ అనుకున్న సమయానికల్లా పూర్తి చేసినందుకు ఇందులో భాగస్వాములైన ప్రజలను ఆయన అభినందించారు.

దేశవ్యాప్తంగా నైపుణ్య-ఆవిష్కరణ సంస్థల ఏర్పాటు ఆవశ్యకతను ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. అదేవిధంగా యువత నైపుణ్యాలను, సామర్థ్యాన్ని మెరుగుపర్చడం ఇవాళ్టి మన అతిపెద్ద ప్రాధాన్యమని ఆయన అన్నారు. హిమాచల్ యువత సైన్యంలో సేవలందించడం, దేశ భద్రతలో కొత్త కోణాలను ఆవిష్కరిస్తున్నారని ఆయన ప్రశంసించారు. "ఇవాళ వివిధ రకాల నైపుణ్యాలు వారిని సైన్యంలో ఉన్నత స్థానాలకు తీసుకెళ్లడానికి తోడ్పడతాయి" అని చెప్పారు.

చివరగా- కలలు, సంకల్పాలు అత్యున్నతమైనపుడు వాటిని సాకారం చేసుకునే కృషి కూడా ఆ స్థాయిలో ఉండాలన్నారు. ద్వంద్వచోదక ప్రభుత్వ నమూనాలో ఇటువంటి కృషి ప్రతిచోటా కనిపిస్తున్నదని శ్రీ మోదీ అన్నారు. ఇది కొత్త చరిత్రను సృష్టిస్తుందని, సరికొత్త సంప్రదాయం ఆవిర్భవిస్తుందని చెప్పారు. "స్వాతంత్ర్య అమృత మహోత్సవాలతో హిమాచల్ ప్రగతిలో స్వర్ణయుగం ప్రారంభం కాబోతోందని నేను విశ్వసిస్తున్నాను. ఈ స్వర్ణయుగం వీరందరూ దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అభివృద్ధి పథంలో హిమాచల్‌ను పరుగులు తీయిస్తుంది" అని ప్రధానమంత్రి తన ప్రసంగం ముగించారు.

హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శ్రీ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ముఖ్యమంత్రి శ్రీ జైరామ్ ఠాకూర్, కేంద్ర సమాచార-ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్, బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ సురేష్ కశ్యప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేపథ్యం

స్వయం సమృద్ధ భారతం కోసం ప్రధాని ఇచ్చిన స్పష్టమైన పిలుపుతో పాటు ప్రభుత్వం చేపట్టిన వివిధ వినూత్న కార్యక్రమాల మద్దతువల్ల దేశం బహుళ రంగాల్లో స్వావలంబన వైపు వేగంగా ముందడుగు వేయడానికి దోహదం చేసింది. అటువంటి కీలక రంగాల్లో ఔషధ రంగం కూడా ఒకటి కాగా, ఈ రంగం స్వావలంబన దిశగా ఉనా జిల్లాలోని హరోలిలో రూ.1900 కోట్లకుపైగా వ్యయంతో నిర్మించే బల్క్ డ్రగ్ పార్కుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పార్కు నిర్మాణంతో ఔషధ తయారీకి ముడి పదార్థాల కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. ఈ పార్కులో పరిశ్రమల ఏర్పాటుకు రూ. 10,000 కోట్లదాకా పెట్టుబడులు వస్తాయని, తద్వారా 20,000 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. దీంతోపాటు ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోవడానికి ఇది దోహదం చేస్తుంది.

ఉనాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) సంస్థను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు. ఈ విద్యాసంస్థ నిర్మాణానికి ప్రధాని 2017లో శంకుస్థాపన చేయగా, ప్రస్తుతం ఇక్కడ 530 మందికిపైగా విద్యార్థులు చదువుకుంటున్నారు.

అంతకుముందు ఉనాలోని అంబ్ అందౌరా నుంచి న్యూఢిల్లీ మధ్య నడిచే కొత్త 'వందే భారత్ ఎక్స్ ప్రెస్' రైలును ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఇది దేశంలో ప్రవేశపెట్టిన నాలుగో రైలు కాగా, ఇప్పటివరకూ నడుస్తున్న మూడు రైళ్లకన్నా ఆధునికమైనది.. తేలికైనది.. తక్కువ వ్యవధిలో అధిక వేగం అందుకోగలది కావడం విశేషం. ఇది కేవలం 52 సెకన్లలో గంటకు 100 కిలోమీటర్ల వేగం పుంజుకోగలదు. ఈ రైలును ప్రవేశపెట్టడంతో ఈ ప్రాంతంలో పర్యాటకం వృద్ధికి దోహదం చేయడంతోపాటు మరింత సౌకర్యం, వేగవంతమైన ప్రయాణ సాధనంగా మారుతుంది.

# రవీందర్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ డా.వినీత్



ఖమ్మం, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి): గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ టి. రవీందర్ కుటుంబానికి లక్ష రూపాయలను చెక్కు రూపంలో శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డా.వినీత్.జి అందజేశారు. మణుగూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరంతరం విధులలో నిమగ్నమై శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడే పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల కూడా ప్రత్యక్షత వహించాలని విజ్ఞప్తి చేశారు.

# అణు జలాంతర్గామి నుంచి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం- కీలక పరీక్ష విజయవంతం



న్యూఢిల్లీ, అక్టోబర్ 14: దేశ భద్రతలో భారత నౌకాదళం మరో మైలురాయి సాధించింది. అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్ నుంచి బాలిస్టిక్ క్షిపణిని శుక్రవారం ప్రయోగించింది. కీలకమైన ఈ పరీక్షలో విజయం సాధించింది. అణు జలాంతర్గామి ద్వారా ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణి బంగాళాఖాతంలో నిర్దేశించిన లక్ష్యాన్ని ఖచ్చితత్వంతో ఛేదించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశ ఆయుధ వ్యవస్థ, కార్యాచరణ, సాంకేతిక పరిమితులను దీని ద్వారా ధృవీకరించినట్లు పేర్కొంది. జలాంతర్గామి నుంచి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం (ఎస్ఎల బీఎం) భారత నౌకాదళ అణు నిరోధకత, దేశ అణు సామర్థ్య విశ్వసనీయతను రుజువు చేసిందని వెల్లడించింది.కాగా, శత్రు దేశాలైన చైనా, పాకిస్థాన్‌కు చెందిన సబ్‌మెరైన్లు, యుద్ధ నౌకలను సముద్ర జలల కింది నుంచి కూడా లక్ష్యంగా చేసుకునే సామర్థ్యాన్ని ఈ ప్రయోగం ద్వారా భారత్ సాధించింది. అలాగే దేశీయంగా నిర్మించిన అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్ క్లాస్ సబ్‌మెరైన్ల పూర్తి సంసిద్ధత, కార్యాచరణను ఈ టెస్ట్ ద్వారా నిర్ధారించారు. బాలిస్టిక్ క్షిపణి ఆయుధాలతో కూడిన అణుశక్తి సబ్‌మెరైన్లు కలిగిన దేశాల్లో భారత్ ఆరవ స్థానంలో ఉంది. అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా సరసన భారత్ చోటు దక్కించుకుంది. అయితే అణు క్షిపణులను తొలుత ప్రయోగించబోమన్న నిబద్ధతకు భారత్ కట్టుబడి ఉంది.

# బీఎంఎస్‌సీఈ క్యాంపస్‌లో ఏఐ, ఎంఎల్‌లో మెషిన్ లెర్నింగ్, సీఓఈ విభాగాన్ని ఏర్పాటు చేసిన బీఎంఎస్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్



హైదరాబాద్, అక్టోబర్ 14: కర్ణాటకలోని అత్యున్నత ర్యాంకింగ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒకటైన బీఎంఎస్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించబడుతున్న బీఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ లు మొదటి సారిగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెషిన్ లెర్నింగ్ మరియు కర్ణాటక మొట్టమొదటి బిఎస్ నారాయణ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ ను స్థాపించాయి. ఈ కేంద్రాన్ని ముఖ్య అతిథి అయిన ఎయిర్ వైస్ మార్షల్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, బెంగళూరు, ఇండియన్ ఎయిర్ ఫోర్స్, విశిష్ట సేవా మెడల్ అవార్డు గ్రహీత, కమాండెంట్ డాక్టర్ దేవేష్ సమక్షంలో ప్రారంభించారు. అవిరామ్ శర్మ, చైర్మెన్, , ట్రస్టీ , అధ్యక్షత వహించారు. గౌరవ అతిథి ? ప్రొఫెసర్. ఎస్ సదాగోపాల్, చైర్మెన్ ఐఐటీడీఎం ? కాంచీపురం ఉ ప్రొఫెసర్. ప్రదీప్ కే దాస్, ప్రొఫెసర్, సీఎస్ఈ విభాగం, ఐఐటీ గౌహతి, అస్సాం, డా.బి ఎస్ రాగిణి నారాయణ్, డోనర్ ట్రస్టీ ఉ సభ్య కార్యదర్శితో సహా ప్రముఖులు , ఎడ్యుకేషనల్ ట్రస్ట్, డా. పి దయానంద పాయ్, ఛైర్మన్, ఉ లైఫ్ ట్రస్టీ, ఎడ్యుకేషనల్ ట్రస్ట్, గౌతమ్ వి కలతూర్, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్, ఉన్నారు. 75+ సంవత్సరాల బీఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లలో అతి పిన్న బ్రాంచ్‌గా మెషిన్ లెర్నింగ్ విభాగం ఉంది, డీప్ లెర్నింగ్, డేటా మైనింగ్, బిగ్ డేటా మరియు నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ డొమైన్‌లలో బోధన మరియు పరిశోధనపై దృష్టి సారిస్తుంది. ఈ స్వీయ-నియంత్రణ విభాగం అన్ని విద్యా సాఫ్ట్‌వేర్‌లతో కూడిన స్మార్ట్‌బోర్డ్‌లతో అతికించబడిన బాగా అమర్చబడిన మరియు వెంటిలేటెడ్, సెంట్రల్లీ ఎయిర్ కండిషన్డ్, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ క్లాస్‌రూమ్‌లతో సహా ప్రతి విద్యార్థికి అవసరమైన అన్ని సౌకర్యాలను కలిగి ఉంటుంది. రూ. 2.5 కోట్ల పెట్టుబడితో స్థాపించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్‌లో బీఎస్ నారాయణ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) ప్లాట్‌ఫామ్ ఇంక్యుబేషన్ సపోర్ట్ ఉ ఎఐ- ఆధారిత వ్యవస్థాపకతను అందిస్తుంది మరియు ఏఐ స్వీకరణ, ప్రభావవంతమైన ప్రాజెక్ట్‌ల కోసం డైనమిక్ ఇండస్ట్రీ-అకడమిక్ సినర్జీని ప్రోత్సహిస్తుంది. పరిశ్రమ ఉ ప్రభుత్వంతో. స్వతంత్ర 100 సర్వర్‌ను కలిగి ఉంటుంది - ఇది కర్ణాటకలోని ఏ ఇంజనీరింగ్ కళాశాలలోనైనా మొదటిది. 100 సర్వర్ అనేది వేగవంతమైన విశ్లేషణల కోసం ప్రపంచంలోని మొట్టమొదటి ప్రయోజన-నిర్మిత వ్యవస్థ. ఇది ఎటువంటి క్షీణత లేకుండా సమాంతరంగా 56 ఉదాహరణల పనితీరును అందించగలదు. ఇది పూర్తిగా ఇంటిగ్రేటెడ్ హార్డ్‌వేర్, డీప్ లెర్నింగ్ సాఫ్ట్‌వేర్ మరియు డెవలప్‌మెంట్ టూల్స్‌తో కాన్ఫిగర్ చేయబడింది. భారీ పనితీరును అందించే మూడవ తరం టెన్సర్ కోర్‌లతో, ఈ ఎ100 సమర్థవంతంగా వేలల్లో స్కేల్ చేయగలదు లేదా మల్టీ-ఇన్‌స్టాన్స్ జీపీయూతో, అన్ని పరిమాణాల పనిభారాన్ని వేగవంతం చేయడానికి ఏడు చిన్న, అంకితమైన సందర్భాలుగా కేటాయించబడుతుంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెషిన్ లెర్నింగ్, డిపార్ట్‌మెంట్ స్టూడెంట్స్ క్లబ్ ఉ ఏసీఎం స్టూడెంట్స్ చాప్టర్‌ను కూడా ప్రారంభించింది. ఇది బిఎమ్‌సిఇ కంప్యూటింగ్ సౌభ్రాతృత్వాన్ని ఒకే ప్లాట్‌ఫారమ్ క్రింద ఏకం చేసే ప్రయత్నం. చెల్లుబాటు అయ్యే సెకండ్ పియుసి లేదా తత్సమాన పరీక్షా అర్హతలు, పోటీ పరీక్షల ర్యాంకింగ్స్‌లో తగిన ర్యాంకింగ్ ఉన్న అభ్యర్థులు లో మెషిన్ లెర్నింగ్ విభాగంలో ప్రవేశానికి అర్హులు. ఎ1 మరియు ఎమ్ ఎల్ పై డిపార్ట్‌మెంట్ మరియు స్థాపనపై ఆనందం వ్యక్తం చేస్తూ, ట్రస్టీ చైర్మెన్ అవిరామ్ శర్మ మాట్లాడుతూ, '' లో, మేము ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మెషిన్ లెర్నింగ్ విభాగం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని విజయవంతంగా ఏర్పాటు చేసినందుకు సంతోషిస్తున్నాను. మెషిన్ లెర్నింగ్ కర్ణాటకలో మొదటిదిఈ రెండు సంస్థలు మెరుగైన, భవిష్యత్తు అప్లికేషన్ల కోసం డిజిటల్ డేటాను ఉపయోగించే కమ్యూనిటీని నిర్మించే పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తాయి. అలాగే డేటా ఆధారిత ప్రపంచాన్ని అప్‌గ్రేడ్ చేయడానికి విద్యార్థులు తమ జ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలో సహాయపడతాయి.లా' అని అన్నారు.

# క్రైమ్ క్రిమినల్ ట్రాకింగ్ సిస్టమ్ మొబైల్ అప్లికేషన్ ప్రారంభించిన డీజీపీ




ఖమ్మం, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి): క్రైమ్ - క్రిమినల్ ట్రాకింగ్ సిస్టమ్ (సీసీటీఎన్ఎస్ 2.0 వెర్షన్) మొబైల్ అప్లికేషన్ ను తెలంగాణ రాష్ట్ర డీజీపీ యం. మహేందర్ రెడ్డి. లాంఛనంగా ప్రారంభించారు.

శుక్రవారం డీజీపీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు దూసుకు వెళున్న తెలంగాణ పోలీస్ శాఖలో ప్రారంభించిన మరో అద్భుతమైన అప్లికేషన్ క్రైమ్ ఉ క్రిమినల్ ట్రాకింగ్ సిస్టమ్ (సీసీటీఎన్ఎస్ 2.0 వెర్షన్) తో నేర పరిశోధనలో మరింత నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఇన్వెస్టిగేషన్ అధికారులకు మార్గనిర్దేశం చేస్తూ సులభంగా ముందుకు సాగడానికి వీలు కల్పిస్తూ..రూపొందించిన అప్లికేషన్ ద్వారా ఉత్తమ ఫలితాలు వస్తాయని, పోలీస్ అధికారులు సద్వినియోగం చేసుకోవాలని డీజీపీ సూచించారు.

రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులోకి వచ్చిన ఈ అప్లికేషన్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి సమర్థవంతంగా వినియోగించుకొని గుణాత్మక మార్పు తీసుకురావాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్ అధికారులు తమ రోజువారీ పనులను మరింత సమర్థవంతంగా, సమయానుకూలంగా నిర్వర్తించడంలో సహాయపడే

సీసీటీఎన్ఎస్ 2.0 అప్లికేషన్ టిఎస్సివోపిఎస్ మొబైల్ ఎపీపీతో అనుసంధానించబడిందని,

కేసు విచారణలో ఆటంకం లేకుండా క్రమపద్ధతిలో ప్రతి కార్యకలాపంలో సులభమైన పద్ధతిలో దర్యాప్తు అధికారి మరింత ముందుకు సాగడానికి వీలు కల్పిస్తుందన్నారు.

# త్రాచుపామును బంధించిన రిటైర్డ్ ఐపీఎస్ రాజీవ్ త్రివేది

హైదరాబాద్, అక్టోబర్ 14: ఆరు అడుగుల పొడవున్న త్రాచుపామును రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ రాజీవ్ త్రివేది బంధించారు. ఆ తర్వాత ఆ పామును అటవీశాఖ అధికారులకు అప్పగించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కృష్ణయ్య హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. అయితే కృష్ణయ్య ఇంటి ఆవరణలో ఆరు అడుగుల పొడవున్న త్రాచుపాము కనిపించింది.

దీంతో అదే కాలనీలో నివాసముంటున్న రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ రాజీవ్ త్రివేదికి సమాచారం అందించారు. రాజీవ్ త్రివేది కృష్ణయ్య ఇంటికి చేరుకుని, పామును బంధించారు. అనంతరం ఆ పామును అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి, పామును వారికి అప్పగించారు. పామును సురక్షితంగా అడవుల్లో వదిలేయాలని అధికారులకు రాజీవ్ త్రివేది సూచించారు.

# పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

## - సీఎస్ సోమేశ్ కుమార్‌కు టీజీవో వినతి



హైదరాబాద్, అక్టోబర్ 14: ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం (టీజీవో) ప్రభుత్వాన్ని కోరింది.

ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో సీఎస్ సోమేశ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించింది. కమర్షియల్ టాక్సెస్, ఎక్సైజ్ శాఖలో పదోన్నతులు పొంది ఏడాదిన్నరగా ఎదురుచూస్తున్నారని వారికి పోస్టింగ్స్ ఇవ్వాలని టీజీవో అధ్యక్షురాలు వీ మమత కోరారు. ఆంధ్రా నుంచి తెలంగాణకు శాశ్వత బదిలీ ప్రక్రియలో స్థానికులనే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

ఎక్సైజ్ కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. జోన్, మల్టీజోన్‌లో భార్యాభర్తల బదిలీలు జరిగేలా ఉత్తర్వులివ్వాలని విన్నవించారు. ఉద్యోగులు, అధికారులు, పెన్షనర్లకు నగదు రహిత చికిత్సలు అందించడానికి 1 శాతం బేసిక్ పేను చెల్లించాలని చెప్పారు. బకాయిపడ్డ కరువు భత్యాన్ని దీపావళిలోపు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో టీజీవో ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎస్ సహదేవ్, నగర అధ్యక్షుడు జీ వెంకటేశ్వర్లు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణయాదవ్, నాయకులు రాజ్‌కుమార్ గుప్తా, వీ సుజాత, బీ వెంకటయ్య, టీ లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.




Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.